ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 09.10.2023 సమయం 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ శాసన సభ ఎన్నికలు నవంబర్ 30 న జరుగుతాయి. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3న జరుగుతుంది. తెలంగాణతో పాటు రాజస్థాన్, మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో శాసన సభా ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కొద్ది సేపటి క్రితం ప్రకటించారు.
2. రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలకు రైల్వే సేవల పొడిగింపునకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
3. మహిళల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు.
4. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్‌నెట్, అంగళ్లు కేసుల్లో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది.

---------

Revised-ECI-షెడ్యూలు:

తెలంగాణ శాసన సభ ఎన్నికలు నవంబరు 30 న జరగనున్నాం ఓట్ల లెక్కింపు డిసెంబరు 3న జరుగుతాయి. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఎన్నికల షెడ్యూలును ప్రకటిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ నవంబరు 3 న వెలువడుతుందని , అదే రోజునుంచి నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభం అవుతుందని

తెలిపారు. అదే నెల 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల పరిశీలన 13వ తేదీ వరకు కొనసాగుతుంది.' నవంబరు 15న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగుస్తుందని చెబుతూ....

....సౌండ్ బైట్.....

తెలంగాణతో పాటూ, మిజోరాం, ఛత్తీస్ ఘడ్ , మధ్యప్రదేశ్ , రాజస్థాన్ రాష్ట్రాలకు కూడా సిఇసి షెడ్యూలును ప్రకటించింది. గడువు ముగుస్తుంది. ఎన్నికల సంఘం నాలుగు నెలల పాటు ఐదు రాష్ట్రాలలో పర్యటించి, ఎన్నికల నిర్వహణ కోసం ఆయా రాష్ట్రాల సన్నద్ధతను అంచనా వేసిందనీ, రాజకీయ పార్టీలు, వివిధ డిపార్ట్ మెంట్ లు, సంస్థలతో ఏర్పాటను సమీక్షించినట్లు CEC వెల్లడించింది.

- ఎంఎస్ఎల్

**దక్షిణ మధ్య రైల్వే - రైలు సర్వీసుల పొడిగింపు:**

రాష్ట్రంలోని అన్ని నగరాలకు, పట్టణాలకూ రైలు సేవలను పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి G. కిషన్ రెడ్డి చెప్పారు. ఇందు కోసం నూతన రైల్వేలు మిషన్ కింద రైల్వేరంగంలో పలు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. వచ్చే జనవరి నాటికి చర్లపల్లి టర్మినల్ ను ప్రారంభించనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో పూణే - హైదరాబాద్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసు సికింద్రాబాద్ మీదుగా కాజీపేట వరకు పొడిగించారు. ఈ రైలును ఆయన ఈ వేళ జెండా ఊపి ప్రారంభించారు. జైపూర్- కాచిగూడ ఎక్స్ప్రెస్ రైలును కర్నూలు నగరం వరకు పొడిగించగా దానిని కూడా ఆయన దృశ్య మాధ్యం ద్వారా ప్రారంభించారు. కరీంనగర్- నిజామాబాద్ మెమూ ఎక్స్ ప్రెస్ ను బోధన్ వరకు, అలాగే నాందేడ్ - తాండూర్ - పర్బనీ ఎక్స్ ప్రెస్ రైలును రాయచూర్ వరకు పొడిగించగా ఈ సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి.

MSL

Minister Harish Rao:

దేశమంతా నేడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వైపు చూస్తున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులో

నూతనంగా నిర్మించిన జిల్లా సమైక్య భవనం, మహిళా ప్రాంగణం వృద్ధాశ్రమ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మహిళల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని.. గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం చేసింది ఏమీ లేదని ఆరోపించారు. రాష్ట్రంలో 12 లక్షల 70 వేల మందికి కళ్యాణ లక్ష్మి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిల్లో 30 శాతం కాన్పులు జరగగా, ఇప్పుడు 76 శాతం కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరుగుతున్నాయమని తెలిపారు.

\- పీటీసీ, సిద్దిపేట జిల్లా

CHANDRA BABU BIAL PITITION DISSMISSED

తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన మూడు ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు ఈరోజు కొట్టివేసింది. ఫైబర్‌నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం ఆయన వేసిన పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరానికి సంబంధించిన బృహత్ ప్రణాళిక డిజైనింగ్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, దాన్ని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గతేడాది పలువురిపై కేసు నమోదు చేసిన సీఐడీ.. చంద్రబాబును మొదటి నిందితుడిగా పేర్కొంది. ఈ కేసుతో పాటు ఫైబర్‌నెట్, అంగళ్లు కేసుల్లో తనకు ముందస్తు బెయిలు మంజూరు చేయాలంటూ చంద్రబాబునాయుడు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ కేసులను విచారించిన న్యాయస్థానం బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ ఈవేళ తుది తీర్పు ఇచ్చింది. ఇలా ఉండగా, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ కోరుతూ చంద్రబాబు నాయుడు వేసిన పిటిషన్ తో పాటు సీఐడీ కస్టడీ పిటిషన్ పైన విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యాహ్న భోజన విరామం తర్వాత తీర్పు వెల్లడించనుంది.

(DESK)

MINISTER SRINIVAS GOUD CASE:

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ  మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక వివాదంపై తీర్పును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.  శ్రీనివాస్గౌడ్ 2018లో సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పుల గురించి తప్పుడు సమాచారం అందించారని, ఎమ్మెల్యేగా ఆయన ఎన్నిక చెల్లందంటూ 2019లో మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.  ఈ కేసును విచారించిన ఉన్నత న్యాయస్థానం తీర్పును రేపటికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది.

(DESK)

KTR

ప్రొఫెసర్ జయశంకర్ సారు పేరు పెట్టిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఈరోజు IT శాఖ మంత్రి కే తారక రామ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల తెలంగాణ ప్రగతి సమగ్ర సమతుల్యత, సమ్మిళితం అని, దేశంలోని ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని తెలిపారు. తెలంగాణ తలసరి ఆదాయంలో దేశంలోనే 1వ స్థానంలో ఉందని అన్నారు. ఐటీ, వ్యవసాయ ఉత్పత్తులలో తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. పరిశ్రమలు, పర్యావరణంలో తెలంగాణ అగ్రగామిగా ఉందనీ, ఒకవైపు అభివృద్ధి, మారో వైపు సంక్షేమం... బాటలో telanaga పయనిస్తున్నదని అన్నారు.

- పిటిసి, భూపాల్ పల్లి

NAGARJUNA SAGAR:

నాగార్జున సాగర్  పరిధిలోని కుడి, ఎడమ కాలువ లకు నీటి విడుదల కొనసాగుతోంది. సాగర్ లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ ఆయకట్టు లో పంటల రక్షణ కోసం నీరు విడుదల చేయాలని రైతుల కోరడంతో రెండు తెలుగు రాష్ట్రాలు నీరు విడుదల చేయాలని నిర్ణయించాయి. ఆ మేరకు సాగర్ కుడి కాలువ కు 5 వేల 945 క్యూసెక్కులు, ఎడమ కాలువ కు 5 వేల 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

.. పీటీసీ,  నల్గొండ

వేములవాడ.. మెగా డ్రోన్ షో:

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆధ్యాత్మిక క్షేత్రం వేములవాడ పట్టణంలోని గుడి చెరువు రేపు రాత్రి  అద్భుతఘట్టానికి వేదిక కానుంది.  పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వేములవాడ గుడి చెరువు వద్ద రాత్రి 7.30 గంటలకు 450 డ్రోన్లతో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను తెలిపేలా మెగా డ్రోన్ షో నిర్వహించనున్నారు.

- పీటీసీ, రాజన్న సిరిసిల్ల జిల్లా

MINISTER YERBELLI

గ్రామాభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గ్రామీణ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ రోజు ఆయన జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం పాకాల  గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే, కొడకండ్లలో పాత్రికేయలకు  డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

- (పీటీసీ, జనగామ)

**TIRUPATI BRAMOTSVALU:**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం తెలియజేసింది.  ఉత్సవాలకు ఈ నెల 14న అంకురార్పణ  జరుగుతుందని, బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గరుడ సేవ ఈ నెల 19వ తేదీన, 20న పుష్పకవిమానం, 22న స్వర్ణరథం, 23న చక్రస్నానం నిర్వహిస్తారు. కాగా, ఉత్సవాలు జరిగే రోజుల్లో ఉదయం వాహనసేవ 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుంచి 9 గంటల వరకు జరుగుతుందని టీ.టీ.డీ వెల్లడించింది.

- (DESK)

మంచిర్యాల

మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల కోసం రైల్వేశాఖ పలు అధునాతన సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది.  ఇప్పటికే ఏటీఎం, వైఫై, లిఫ్ట్ సౌకర్యం ఉండగా... పలు రకాల

ఆరోగ్య సమాచారం పొందే యంత్రాన్ని తాజాగా ఏర్పాటు చేసింది. ప్రయాణికులు యాభై రూపాయలు చెల్లిస్తే చాలు... ఈ యంత్రం ద్వారా బీపీ, ఎత్తు, శరీరంలో ఉన్న నీటి నిల్వ, ఫ్యాట్ పర్సంటేజ్, బీఎంఐ, పల్స్, బరువు తదితర సమాచారం అర నిమిషంలో తెలుస్తోంది. ఈ సమాచారం ప్రింట్ రూపంతో పాటు వాట్సప్‌లో పొందే పొందవచ్చు. ఏదైనా సమస్య ఉన్నట్టు తెలిస్తే ఈ పత్రాలు తీసుకొని నేరుగా వైద్యులను సంప్రదించవచ్చు.

- (డెస్క్)

16 నుంచి రాష్ట్ర స్థాయి యోగాసన్ ఛాంపియన్ షిప్:

రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ ను ఈనెల 16 నుంచి 18 వరకు కరీంనగర్ లో నిర్వహిస్తామని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్, కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి యోగాసన ఛాంపియషిప్ పోటీలను ఆయన ప్రారంభి మాట్లాడారు.

.. పీటీసీ, కరీంనగర్

--